**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
**గౌరవ ముఖ్యమంత్రి,**
**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,**
**వెలగపూడి.**

**విజయవాడ,**
**తేదీ : 2 నవంబర్, 2020.**

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : ప్రైవేటు జూనియర్ కాలేజీలు నిర్వహణ – నిబంధనలు, తమరి జోక్యం కోరుతూ....**

**ఆర్యా!**

ఈ రోజు రాష్ట్రం మొత్తం మీద 3310 జూనియర్ కాలేజీలు ఉన్నాయి. ప్రభుత్వం ఆధ్వర్యంలోని 1245 జూనియర్ కళాశాలల్లో కేవలం లక్ష మంది మాత్రమే చదువుకుంటున్నారు. ప్రైవేటు ఆధ్వర్యంలో ఉన్న 2165 జూనియర్ కాలేజీల్లో 4,80,000 మంది ఉన్నారు. అందువల్ల ప్రైవేటు యాజమాన్యాల క్రింద ఉన్న కాలేజీల సమస్యలను ప్రత్యేకంగా అధ్యయనం చేయాల్సి ఉన్నది.

చైతన్య, నారాయణ కాలేజీలు లాంటివి రాష్ట్రంలో 306 ఉంటే అందులో నూటికి 50 శాతం మంది (అంటే 2,40,000 మంది) ఉన్నారు. బడ్జెట్ జూనియర్ కాలేజీలు రాష్ట్రంలో 1869 ఉంటే అందులో 2,40,000 మంది చదువుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కాలేజీల నిర్వహణకు ఇటీవల విడుదల చేసిన నిబంధనలు చాలా కాలేజీలు మూతపడేదానికి, విద్యార్థులు చదువుకు దూరమయ్యేదానికి అవకాశం ఉంది. కనుక నిబంధనలను సడలించాలని తమరిని కోరుతున్నాము.

ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో ఎక్కువ భాగం గ్రామీణ ప్రాంతాలలో, మండల కేంద్రాలలో ఉన్న కాలేజీలే. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాలలో ఇంటర్మీడియట్ విద్య అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రేకుల షెడ్‌లలో పెట్టుకోవడానికి కూడా అనుమతి ఇచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో జూనియర్ కాలేజీ విద్యను ప్రభుత్వం ప్రోత్సహిస్తూ ఒక్కొక్క విద్యార్థికి రు.1000లు ఇన్‌సెంటివ్ ఇచ్చింది.

ప్రభుత్వం యొక్క నిబంధనలతో ఇప్పుడు ఈ 1869 కాలేజీల యొక్క భవిష్యత్తు ప్రశ్నార్థకమౌతుంది. ఇందులో చదువుకునే 2,40,000 మంది విద్యార్థుల భవిష్యత్తు, దాంతోపాటు ఇందులో పనిచేసే అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది 30, 40 వేల మంది ఉపాధి కోల్పోతారు.

ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా కోవిడ్ సందర్భంగా ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్న సందర్భంలో ఈ జూనియర్ కళాశాలల యాజమాన్యంపై నిబంధనలు విధించడం చాలా ఇబ్బందికరంగా ఉంటుంది.

ప్రభుత్వం ఈ కళాశాలల నడకను ప్రత్యేకంగా అధ్యయనం చేయాలని కోరుతున్నాము. ప్రభుత్వం ఇటీవల సంవత్సరాలలో ఒక్క కాలేజీ కూడా ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రారంభించలేదు. ఈ నేపథ్యంలోనే ప్రైవేటు కాలేజీలు మనుగడలోకి వచ్చాయి. ఈ వాస్తవాన్ని గుర్తెరిగి నిబంధనలు ఉండాలి. ఒకవేళ రేకుల షెడ్లు నిబంధన ప్రభుత్వం అమలు జరపదలచుకుంటే ఒక సంవత్సరం వెసులుబాటు ఇవ్వడం సముచితంగా ఉంటుంది. విద్యా ప్రమాణాలకు సంబంధించి ఏమైనా నిబంధనలు పెడితే వాటిని పాటించడానికి సిద్ధంగా ఉన్నారు. కనుక తమరు పరిశీలన చేసి ఈ 1869 కాలేజీల మనుగడను కాపాడాలని కోరుతున్నాము.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి